క్లుప్తంగా

రైతులకు న్యాయం చేయాలి

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతు రుణమాఫీ జీఓ నంబర్‌ను 667ను సవరించి రైతులకు న్యాయం చేయాలని ఆలిండియా కిసాన్ సంఘ్ జాతీయ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణమాఫీకి రూపొందించిన నిబంధనలోని అంశాలను సవరించి రూ.2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధి పొందేలా సవరించాలన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డును ఆధారంగా చేయకుండా రైతులందరికి రుణమాఫీ వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. పాస్ బుక్కు, రేషన్‌కార్డులు లేని కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, పుస్తకాల కోసం ధరణిలో రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రజాపాలన సర్వేలో తేలిందన్నారు. ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

డిండి : సీపీఐ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. వచ్చే నెల 5న నిర్వహించే మండల నిర్మాణ మహాసభను పురస్కరించుకొని మండల పరిధిలోని సింగరాజుపల్లిలో సోమవారం రాత్రి ఆ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి కనకాచారి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మైనొద్దీన్, సహాయ కార్యదర్శి బొల్లే శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

వేములపల్లి(మాడుగులపల్లి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మల్లికంటి రాములు(48), త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన మల్లికంటి శ్రీను(50) నాలుగు రోజుల క్రితం వేములపల్లిలో తమ బంధువు అంత్యక్రియలకు హాజరై తిరిగి మాడ్గులపల్లి వైపు టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి వారిని ఢీకొట్టడంతో వారిద్దరు కింద పడిపోయారు. స్థానికులు గమనించి గాయాల పాలైన శ్రీను, రాములును చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్, యశోద ఆసుపత్రులకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు. మంగళవారం మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శోభన్‌బాబు తెలిపారు.

జేసీబీ, మూడు ట్రాక్టర్లు సీజ్

పెద్దవూర : ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న జేసీబీ, మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీర బాబు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండలంలోని నాయనవాని కుంట చెరువు నుంచి ఈనెల 15న ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. సమాచారం మేరకు దాడి చేయగా జేసీబి, మూడు ట్రాక్టర్లు పట్టుబడినట్లు తెలిపారు. నీటిపారుదల ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వీరబాబు మాట్లాడుతూ ఎవరికైనా మట్టి అవసరం ఉన్నట్లయితే రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ నుంచి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని దామరచర్ల సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, విజయ్, బాలు, రాజు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లను ప్రజలకు చేరువలో ఉంచాలి


అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా మేనేజర్ మధు

నాగార్జునసాగర్ : 108, 102 అంబులెన్స్‌లను ప్రజలకు చేరువలో ఉంచి కాల్ చేసిన తక్షణం క్షతగాత్రుల ముందు వాలిపోవాలని జిల్లా మేనేజర్ వై. మధు వారికి సూచనలు చేశారు. మంగళవారం అంబులెన్స్‌లను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతో పాటు వారు చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మట్లాడుతూ పెద్దవూర మండల పరిధిలోని అన్నిగ్రామాల ప్రజలు 108సేవలను వినియోగించుకోవాలని కోరారు.

విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్


చందంపేట : కేజీబీవీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్


దేవరకొండ : మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలో రూ.3.50కోట్లతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ(కేజీబీవీ) భవనాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వెనుకబడిన ప్రాంతమైన చందంపేట మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎంపీ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ గతంలో సొంత భవనం లేకపోవడంతో దేవరకొండలో కొనసాగిందని, ప్రస్తుతం సొంత భవనం అందుబాటులోకి రావడంతో బాలికల ఇబ్బందులు తొలగిపోనున్నాయన్నారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, ఎంపి సహకారంతో కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మొక్కలు నాటారు. ఆ తర్వాత నేరెడుగొమ్ము మోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. అలాగే దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని ఎంపీ రఘువీర్‌రెడ్డికి దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ విద్యామిషన్ డీఈ శైలజ, ట్రాన్స్‌కో డీఈ విద్యాసాగర్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలంయాదవ్, ఏర్పుల గోవిందు, ముత్యాల సర్వయ్య, అనంతగిరి, మల్లారెడ్డి, పాషా, కోతి యుగేందర్‌రెడ్డి, ముక్కమల వెంకటయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, బస్వారెడ్డి, బద్యానాయక్, గోసుల అనంతగిరి, పాపానాయక్, బద్యానాయక్, కిన్నెర హరికృష్ణ, ఎంఈఓ సామ్యనాయక్, ఏఈ చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా ఆయన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రహత్‌అలీ, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, సిరాజ్‌ఖాన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పొన్నెబోయిన భూదేవి, జయప్రకాష్, యూనూస్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


పారిశుద్ధ్య కార్మికులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. 'నేను నా మిర్యాలగూడ-స్వచ్ఛ మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు మంగళవారం పట్టణంలోని వినోభానగర్ 38వ వార్డులో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. పట్టణం పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్మికులు కృషి చేయాలన్నారు. ఐదు రోజులుగా పట్టణంలో చేపట్టిన పారిశుద్ధ్య పనుల్లో పాల్గొని విజయవంతం చేసిన కార్మికులను ఆయన అభినందించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : అర్హులైన వారు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఆపన్న హస్తంలాంటిదన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్ ఖాన్, నల్లగాసు జాన్‌యాదవ్, బుజ్జి లచ్చిరాం, వెంకటేశ్వరరావు, నాయిని మాధవరెడ్డి, భూదేవి, శిరందాసు కృష్ణయ్య, పాపానాయక్ పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి నేతల నివాళి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : అనుముల మండలంలోని హజారిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, పిట్టలగూడెం మైనార్టీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ జావీద్ సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ మంగళవారం హజారిగూడెంలో బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు షేక్ జావీద్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కున్‌రెడ్డి బాస్కర్‌రెడ్డి, గుంటిగొర్ల పాపయ్య యాదవ్, జలీల్ పాషా, కున్‌రెడ్డి మధుసూధన్‌రెడ్డి, కడియం సైదులు, కుంటిగొర్ల రాజశేఖర్, సురభి రాంబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు ఆంజాద్ ఖాన్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు షరీఫ్, సీకే యూత్ అధ్యక్షుడు బండి రమేష్, మద్ది మడుగు మార్క్, రావుల యల్లయ్య, కొట్టాల శ్రీను, ఉన్నారు.

నందికొండవాసులకు తాగునీటికి కటకట!

నాగార్జునసాగర్ : సాగర్ జలాశయంలో 500అడుగుల కంటే దిగువకు నీరు తగ్గితే నందికొండ మున్సిపాలిటీ కాలనీవాసులకు తాగునీటికి కటకట ఏర్పడనుంది. ఇప్పటికే వారానికి ఒక రోజు నీటిని విడుదల చేస్తుండగా ప్రస్తుతం ఆ నీరు కూడా ఉండదు. సాగర్ జలాశయం గరిష్ట స్థాయి నీటిమట్టం 590.00అడుగులు కాగా 315.5050టీఎంసీలకు సమానం. ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 503.00అడుగులున్నది. 120టీఎంసీలనీరుంది. 500అడుగులకు 115.3100టీఎంసీలకు సమానం. 500.00అడుగులకు 503 అడుగులకు మధ్యన కేవలం 4.6900టీఎంసీల నీరుంటుంది. నిత్యం హైదరాబాద్‌కు తాగునీటి నిమిత్తం 400క్యూసెక్కుల నీటిని తోడుతున్నారు. నీటి ఆవిరి రూపేనా 100నుండి 150 క్యూసెక్కులు తగ్గుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు తాగునీటిని 9.9టీఎంసీలను విడుదల చేయనున్నారు. శ్రీశైలం నుండి కేవలం 5.7టీఎంసీలే విడుదల చేస్తే సాగర్‌లో 9.9టీఎంసీల నీటి నిల్వలు ఉండవు. నందికొండ కాలనీలకు నీరు సరఫరా అయ్యే మోటార్లను జలాశయంలో 500అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడే అందేవిధంగా అమర్చారు. 500కంటే దిగువనకు వెళితే నీటి సరఫరా నిలిచి పోతుంది. హైదరాబాద్‌కు నీటిని పంపుచేసే మోటార్లకు కూడా ఇబ్బందులు ఎదరయ్యే అవకాశాలు లేక పోలేదు. శ్రీశైలం నుండే నీటిని విడుదల చేయాలని నాగార్జునసాగర్ ప్రజలు కోరుతున్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు


విచారణ చేపడుతున్న డిప్యూటీ తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్

డిండి: రేషన్ షాపు నిర్వహిస్తున్న డీలర్ విధుల్లో అలసత్వం వహించడంతోపాటు లబ్ధిదారులను నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని కె.గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని జాల్‌తండా రేషన్ షాపును ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ అందుబాటులో లేకవడంతో పలువురి గ్రామస్తుల సమక్షంలో విచారణ చేశారు. రేషన్ షాపులో నిల్వ ఉన్న బియ్యానికి ఈ పాస్‌లో నమోదైన లెక్కల ప్రకారం పరిశీలించగా షాపులో దాదాపు 70 క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కువగా ఉన్నట్లు ఆయన గుర్తించారు. ఈ మేరకు డీలర్ రామావత్ రామ్‌లాల్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రేషన్ షాపు నిర్వహణ మరో డీలర్‌కు ఇన్‌చార్జ్‌గా అప్పజెప్పామన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని ఇతరులకు విక్రయించినట్లతే రేషన్ కార్డును రద్దు చేస్తామని లబ్ధిదారులకు ఆయన సూచించారు.

నిర్మాణాలు చేపడితే అనుమతి తప్పని సరి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఏమైనా నిర్మాణాలను చేపడితే అనుమతులను మున్సిపాలిటీ నుంచి తప్పని సరిగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా నిర్మాణాలను చేపడితే దానిపై వందశాతం ఆస్తి పన్నులను వసూలు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని టాస్క్‌ఫోర్స్ బృందాలతో కలిసి కూల్చివేయడం జరుగుతుందన్నారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్‌బీ, టౌన్‌ప్లానింగ్ శాఖలు ఉంటాయ న్నారు. 70 చదరపు గజాల లోపు ఉంటే అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, గృహాల్లో నివాసం ఉంటున్నవారికి కమ్యూనిటీహాల్‌లో తాత్కాలిక పునరావసం కల్పించడం జరుగుతుందన్నారు.

కలెక్టరేట్ ఏఓకు వినతి


ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వేములపల్లి : మాడగులపల్లి కేజీబీవీ విద్యార్థినిలను వేములపల్లి ఆదర్శ పాఠశాలకు తరలించవద్దని కోరుతూ మంగళవారం కలెక్టరేట్‌లో ఏఓ మోతీలాల్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ వేములపల్లి ఆదర్శ హాస్టల్‌లో వంద మంది విద్యార్థినులకే సరిపోతుందని, కాని మాడుగులపల్లి కేజీబీవీకి చెందిన 250 మంది విద్యార్థినులను ఆదర్శ హాస్టల్‌కు తరలిస్తే చాలా ఇబ్బందులు పడుతారని వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని మాడుగులపల్లి కేజీబీవీ విద్యార్థినులను వేరేచోట భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుర్ర సైదానాయక్, సంపత్,సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

చింతపల్లి : గ్రామాల్లో మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని ఎస్‌ఐ యాదయ్య అన్నారు. మొహర్రం వేడుకల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రసూల్, మహమూద్, రంజాన్, బురాన్, ఎల్లేష్, యాదగిరి, పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని తడకమళ్లలో మొహర్రం సందర్భంగా మంగళవారం ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇంటి వద్దకు వచ్చిన పీర్లకు భక్తులు కొబ్బరికాయలు, కుడకలు కట్టారు. అయితే తమ మొక్కుకున్న కోరికలు తీర్చుతుందనే నమ్మకంతో కోరిన కోరిక తీరగానే జట్టికట్టి తమ భక్తి చాటుకున్నారు.


మిర్యాలగూడ టౌన్ : పీర్ల ఊరేగింపు

ఈవ్‌టీజింగ్‌కు భయపడొద్దు


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న టౌటౌన్ ఎస్‌ఐ క్రిష్ణయ్య

మిర్యాలగూడ అర్బన్: ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా, మరే విధంగానైనా ఇబ్బంది పెట్టినా విద్యార్థినులు భయపడవద్దని మీకుండగా షీటీం పోలీసులున్నారని టూ టౌన్ ఎస్‌ఐ క్రిష్ణయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని బకల్‌వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థినులకు అనుకోని సంఘనలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఉండాలని, విషయాన్ని మనసులోనే ఉంచుకుని బాధపడకుండా ఇంట్లో పెద్ద వారికి గాని డయల్ వంద కు పోన్‌చేసి పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మాదకద్రవ్యావలు, సైబర్ నేరాలు, చైల్డ్ మ్యారేజెస్ నిర్మూళన వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు జిల్లా పోలీస బృందాలు పాటలు, నాటికల రూపంలో విద్యార్థినులకు ఎదురయ్యే సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర పోలీస సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట


హాలియా : అంగన్‌వాడీ సెంటర్‌లో మాట్లాడుతున్న సీడీపీఓ సువర్ణ

నాగార్జున సాగర్ :ప్రైవేట్ పాఠశాలల్లోని నర్సరీల కన్నా అంగన్‌వాడీ కేంద్రమే మిన్నా అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గౌసియాభేగం అన్నారు. అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట అనే కార్యక్రమంలో బాగంగా మంగళవారం నందికొండ హిల్‌కాలనీ మూడో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శిరీషా మోహన్‌నాయక్, సుధా, పిచ్చమ్మ పాల్గొన్నారు.

హాలియా : ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తక్కెళ్లపల్లి యల్లమ్మ, సీడీపీఓ సువర్ణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, స్కూల్ టీచర్ కృష్ణమరాజు, ఆశ సత్యవతి, ఆర్‌సీలు అన్ను, రోజారాణి, టీచర్ పద్మమ్మ, హెల్పర్ నాగమ్మ, మహిళలు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : పట్టణంలోని ఐసీడీఎస్ అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని రెండో, నాలుగో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శోభ, జ్యోతి, వెంకటమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

త్రిపురారం : ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఫరిదా బేగం అన్నారు. మంగళవారం మండలంలోని త్రిపురారం, బెజ్జికల్, మర్రిగూడెం, దుగ్గెపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మబాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు శైలజ, ఏలేశ్వరి, మంగమ్మచ దనమ్మ, పద్మ, రమణ, కరుణ, శ్రవణి పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని పలు వార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని పాపోసుల దిబ్బ, తాళ్లగడ్డ, గాంధీనగర్, ప్రకాశ్‌నగర్, బాపూజీనగర్, సీతారాంపురంతో పాటు పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా ర్యాలీలను నిర్వహించారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. రేవతి, పద్మ, లీలాకుమారీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల్లోని అంగన్‌వాడీ టీచర్లు తూడి అరుణ, గుత్తా రాణి, రాధ, విజయలక్ష్మి, లక్ష్మీ, విజయ, గౌసియా, నాగమ్మ, షమీమ్, సుల్తానా, సైదమ్మ, లక్ష్మీకాంతం, భారతి, నజీయా, పద్మ, నాగలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాస్, నాగేందర్, సంధ్య, రాణి, లక్ష్మి, శిరీష, రామలక్ష్మి, కాంత, భవాని, రోజా, రమాదేవి, సరస్వతిలతో పాటు ఆశ వర్కర్లు, హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.

ఆంక్షలు లేకుండా రుణ మాఫీ చేయాలి


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం

మిర్యాలగూడ అర్బన్ : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణ మాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 డిసెంబర్ 12 నంచి కట్ ఆఫ్ తేదీ నిర్ణయించకుడా ఇప్పటి వరకు ఉన్న రుణాలన్నింటినీ మాఫీ చేయాలని, రైతులు బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలను సైతం మాఫీ చేయాలని కోరారు. ఎన్నో ఆశలతో ప్రజలు ఎన్నుకున్న ప్రాభుత్వం వారి అశలను వమ్ము చేయకుండా ప్రభుత్వం పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, లింగానాయక్, జిల్లా యాదగిరి, పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి


త్రిపురారం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

త్రిపురారం : ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాసికపు హనుమయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ గాజుల ప్రమీలకు ముదిరాజ్ త్రిపురారం మండల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. త్రిపురారం మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు కోటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు నాశనబోయిన వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ కోట్ల సైదులు, మంత్రి శ్రీను, నిడమనూరు అధ్యక్షులు శ్రీనివాస్, తెల్కపల్లి రాములు, మర్రి శ్రీను, నర్సింహ పాల్గొన్నారు.

నిడమనూరు : ముదిరాజ్‌ల డిమాండ్లను నెరవేర్చాలని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కొప్పుల శ్రీను అన్నారు. మంగళవారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రషీద్‌కు ముదిరాజ్‌ల తరపున నాయకులు వినతి పత్రం అందజేశారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి చేర్చాలని, ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీకి ప్రతి ఏటా వేయి కోట్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహాసభ ననియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్య సంఘం డైరెక్టర్ కోట్ల సైదయ్య, శ్రీను, రాములు, రాంబాబు, శంకరయ్య,అన్నెబోయిన కొండల్, మెరుగు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని జానునాయక్ తండాలో మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం తోటి మిత్రులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత ముందు చూపుగా వ్యవహరిస్తుందని, ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలను చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం, సైదానాయక్, కుందారపు సాయి, పాశం వేణు, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నక్కలగండిని పూర్తి చేయాలి

దేవరకొండ : పెండింగ్‌లో ఉన్న నక్కలగండి ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని ఎల్లారెడ్డిబావి గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని నక్కలగండి ప్రాజెక్టు పూర్తి కాలేదని ఆయన విమర్శించారు. మావిళ్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పల్లా రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయులు, భూపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీరాములు, తిరుపతయ్య, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటం

కొండమల్లేపల్లి : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కొండమల్లేపల్లి మండంలోని చెన్నంనేనిపల్లి, చింతకుంట్ల గ్రామాలలో సీపీఐ శాఖసమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, పి.శేఖరాచారి, చరణ్‌రెడ్డి, శ్రీనివాస్, ధర్మయ్య, నాగయ్య, లచ్చిరాం, వెంకటయ్య, మధు ఉన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

దేవరకొండ : దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ అన్నారు. మంగళవారం పట్టణశాఖ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న సిబ్బంది, అందుబాటులో ఉన్న వైద్య పరికాలు వంటి వివరాలు తెలియజేయాలని కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములునాయక్ కు ఆర్టీఐఏ కింద అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

పేదల సంక్షేమానికి 'విశ్వకర్మ యోజన'

మిర్యాలగూడ టౌన్ : పేదల సంక్షేమం కోసమే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశ్వకర్మ యోజనను ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టినట్లు విశ్వకర్మ యోజన మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యాం, కో కన్వీనర్ చిల్లంచర్ల అభిరామ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని టాకా రోడ్డులోని రాజా మటన్ షాపు సమీపంలోని ఇరుగంటి విజయలక్ష్మికి మొదటి విడతలో మంజూరైన విశ్వకర్మ యోజన రూ.లక్ష చెక్కును ఆమెకు అందజేసి మాట్లాడారు. ఈ పథకం నిరంతర పక్రియ అయినందున అర్హులైన 21 మంది కుల వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీసీ సంఘం ఆధ్వరర్యంలో మం గళశారం మంగళవారం ట్రాఫిక్ ఎస్‌ఐ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత నాయకులు చేగొండి మురళియాదవ్, చిలుకల మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ


గ్రామ దేవతలను పూజిస్తున్న గిరిజనులు

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారికుంట తండాలో మంగళవారం గిరిజన సంస్కృతీ, సాంప్రదాయ పద్ధతిలో సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల తాజా మాజీ ఎంపీటీసీ కొర్ర కాంతి కృష్ణకాంత్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏడు దేవతలకు నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పాడిపంటలు, పశుపక్ష్యాదులు బాగుండాలని, ప్రతి ఏటా ఆషాడమాసంలో మంగళవారం రోజున నిర్వహించడం జరుగుతుతందన్నారు. ఈ కార్ర్యకమంలో మాజీ సర్పంచ్ కుర్ర సుజాత, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్ నాయక్, బాలాజీ, గోల, పూల్సింగ్, శ్రీను, రవి, స్థానిక పెద్దలు బికారి, కోట్యా, రంగడా, సుజాత, లచ్చిరాంనాయక్, రాజు, బాలా, హతిరామ్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రవి, బాలు, స్వామి, నరసింహలతో పాటు యువతి, యువకులు తదితరులున్నారు.